# కోచింగ్ సెంటర్ నియంత్రణకి మార్గదర్శకాలు

జనవరి 2024

ఉన్నత విద్యా శాఖ, విద్యా మంత్రిత్వ శాఖ
భారత ప్రభుత్వం

## నేపథ్యం

1. ప్రైవేట్ కోచింగ్ సెంటర్లకు సంబంధించిన సమస్యలు - విద్యార్థుల ఆత్మహత్యలు, అగ్నిప్రమాదాలు, సౌకర్యాల లేమితో పాటుగా బోధనా పద్ధతులలేమి కూడా మరింత ఎక్కువగా పెరుగుతున్న సందర్భాలు ఎప్పటికప్పుడు ప్రభుత్వ దృష్టికి వెళుతూ ఆలోచింపజేస్తున్నాయి.
2. ఎటువంటి నిర్దేశిత విధానం లేదా నియంత్రణ లేకపోవడంతో నియంత్రణలేని ప్రైవేట్ కోచింగ్ సెంటర్ల సంఖ్య దేశంలో పెరుగుతూనే ఉన్నాయి. ఇటువంటి కేంద్రాలు విద్యార్థుల నుంచి విపరీతంగా ఫీజులు వసూలు చేయడం, విద్యార్థులపై మితిమీరిన ఒత్తిడి కారణంగా విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకోవడం, అగ్నిప్రమాదాలు, ఇతర ప్రమాదాల కారణంగా విలువైన ప్రాణాలు కోల్పోవడం, ఈ కేంద్రాలు అవలంబిస్తున్న అనేక అవకతవకల ఉదంతాలను మీడియాలో విస్తృతంగా నివేదించటం జరిగింది.
3. ఈ అంశాలను చాలాసార్లు పార్లమెంటులో అనేక వాదోపవాదాలు, చర్చలు, ప్రశ్నల ద్వారా కూడా లేవనెత్తటం జరిగింది.
4. +2 స్థాయి విద్యను నియంత్రించడం రాష్ట్ర / కేంద్రపాలిత ప్రభుత్వాల(కేంపాప్ర) బాధ్యత అనే దాన్ని పరిగణనలోకి తీసుకుంటే, ఈ సంస్థలు రాష్ట్ర / కేంద్రపాలిత ప్రభుత్వాలచే ఉత్తమంగా నియంత్రించబడుతున్నాయి.
5. స్టూడెంట్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియాకి - యూఓఐ కీ మధ్య, ఇంకా ఇతరులకు పిఐఎల్(ప్రజా ప్రయోజన వాజ్యం) గౌరవనీయ సుప్రీంకోర్టులో డబ్ల్యూపి సంఖ్య.456, 2013లో దాఖలు చేయటం జరిగింది. దీని ప్రతివాదులలలో విద్యా మంత్రిత్వ శాఖ ఒకరు. 03.02.2017 నాటి ఆదేశ ప్రకారంగా పిఐఎల్ సమాప్తమైంది. ఇతర విషయాలతోపాటు ఇది అర్జీలో లేవనెత్తిన ముఖ్యమైన అంశం అయినప్పటికీ, ప్రాథమికంగా ఇది విధానపరమైన అంశం. సంబంధిత అధికారుల ముందు సమస్యను లేవనెత్తడానికి అర్జీదారుల(పిటిషనర్ల)కు ఇది తెరిచివుంటుంది. దీనిని వారు చట్ట ప్రకారంగా పరిగణలోనికి తీసుకోవచ్చు.
6. ఈ సందర్భంలో ప్రైవేట్ కోచింగ్ నియంత్రణ సమస్య పార్లమెంటులో నూ అశోక్ మిశ్రా కమిటీ నివేదికలో ను ఈ అంశానికి సంబంధించిన విస్తృతమైన చర్చ లేఖ సంఖ్య. 32-6/2017-టిఎస్ I తేదీ 04.04.2017ను చూడండి. ఉన్నత విద్యా శాఖ క్రమబద్ధీకరణ కోసం చర్య తీసుకోమని , ఇంకా మార్గం తప్పిన సంస్థలపైన కఠినమైన జరిమానా వ్యవస్థను అమలుపరచాలనీ రాష్ట్రాలను / కేంద్ర పాలిత ప్రాంతా (కేం. పా. ప్రా.)లనుఅభ్యర్థించింది. ఈ లేఖలో విద్యార్థి ఆత్మహత్యపై జస్టిస్ రూపన్‌వాల్ కమిషన్ విచారణలో సూచించిన 12 కొలమానాలను పరిగణనలోకి తీసుకోవాలని రాష్ట్రాలు/కేం. పా. ప్రా.లను అభ్యర్థించటం జరిగింది.
7. కోచింగ్ సెంటర్ల నియంత్రణ సందర్భానికి సంబంధించి లేఖ సంఖ్య 32-6/2017-టిఎస్.I తేదీ 14.08.2019 చూడండి., కోచింగ్ నియంత్రణకు అవసరమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్రాలను, ఇంకా కేం. పా. ప్రా.లను అభ్యర్థించటం జరిగింది. ఈ కోచింగ్ సెంటర్‌లలో చాలా వరకు పాఠశాల స్థాయిలో పనిచేస్తాయి గనుక రాష్ట్ర / కేం. పా. ప్రా. తమ ప్రత్యక్ష అధికార పరిధిలోని కోచింగ్ సెంటర్‌లపై చట్టపరమైన చట్రం ద్వారా తగిన చర్యతీసుకోవాలి.

8. మళ్ళీ, లేఖ సంఖ్య 32-18/2020-TS I తేదీ 24.12.2020 ను చూడండి. 04.04.2017 , 14.08.2019 నాటి లేఖల సంప్రదింపుకు సూచనలు చేయటం జరిగింది . ఈ కోచింగ్ సెంటర్ లను తగిన చట్టపరమైన చట్రం ద్వారా నియంత్రించాలని , విద్యార్థుల క్షేమం , భద్రతలను నిర్ధారించడానికీ ఇంకా అనవసరమైన దోపిడీ నివారించేందుకు రాష్ట్రాలను/కేం. పా. ప్రా. లను అభ్యర్థించారు.

9. జాతీయ విద్యా విధానం 2020 (ఎన్ ఈ పి 2020) 29.07.2020న భాగస్వాములతో సవివరణాత్మక సంప్రదింపుల అనంతరం ప్రకటించటం జరిగింది. ఎన్ ఈ పి 2020 ప్రాథమిక సూత్రాలలో ఒకటి 'అభ్యసనకు సంకలిత మూల్యాంకన కంటే క్రమబద్ధమైన రూపనిష్పాదక మూల్యాంకన పై దృష్టి పెట్టడమనేది 'నేటి 'కోచింగ్ సంస్కృతి'ని ప్రోత్సహిస్తుంది.'

10. ఎన్ ఈ పి 2020 దాని పేరా 4.36 లో బోర్డు పరీక్షలు , ప్రవేశ పరీక్షలతో సహా మాధ్యమిక పాఠశాల పరీక్షల ప్రస్తుత స్వభావాన్ని, దాని ఫలితంగా నేటి కోచింగ్ సంస్కృతిని, దాని హానికరమైన ప్రభావాన్ని గుర్తిస్తుంది.

11. ఎన్ ఈ పి 2020 పేరా 4.37 ప్రస్తుతం నెలకొనివున్న బోర్డు , ప్రవేశ పరీక్షల వ్యవస్థలో కోచింగ్ తరగతులు తీసుకోవలసిన అవసరాన్ని తొలగించే సంస్కరణను సూచిస్తుంది

12. పేరా 4.38 ఇతరవాటిలో గొప్పతరమైన సౌలభ్యాన్ని పరిచయం చేయటం, విద్యార్థి ఎంపిక, ఉత్తమమైన రెండు ప్రయత్నాలను పరిచయం చేయా లని సూచిస్తుంది . ప్రాథమికంగా మౌలిక సామర్థ్యాలను పరీక్షించే మూల్యాంకనలు, ఇంకా అభివృద్ధి చేసే బోర్డు పరీక్షల ఆచరణీయ నమూనాలు ఒత్తిడిని , కోచింగ్ సంస్కృతిని తగ్గిస్తాయి.

13. ఎన్ ఈ పి 2020 పేరా 4.42 ప్రకారం 'విశ్వవిద్యాలయ ప్రవేశ పరీక్షల సూత్రాలు ఒకే విధంగా ఉంటాయి. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్ టి ఎ) ప్రతి సంవత్సరం కనీసం రెండుసార్లు అధిక-నాణ్యత కామన్ ఆప్టిట్యూడ్ టెస్ట్, అలాగే సైన్సెస్, హ్యూమానిటీస్, లాంగ్వేజెస్, ఆర్ట్స్, వొకేషనల్ సబ్జెక్టలలో ప్రత్యేకమైన కామన్ సబ్జెక్ట్ పరీక్షలను అందించడానికి పని చేస్తుంది. ఈ పరీక్షలు విషయ భావనల అవగాహన, జ్ఞానాన్ని అన్వయించే సామర్థ్యాన్ని పరీక్షిస్తాయి. ఈ పరీక్షలు కోచింగ్ తీసుకోవాల్సిన అవసరాన్ని తొలగించే లక్ష్యంతో ఉంటాయి. విద్యార్థులు పరీక్షలో పాల్గొనడానికి కావలసిన సబ్జెక్టులను ఎంచుకోగలుగుతారు, ఇంకా ప్రతి విశ్వవిద్యాలయం కూడా ప్రతి విద్యార్థి వ్యక్తిగత సబ్జెక్ట్ పోర్ట్ ఫోలియోను చూడగలుగుతుంది. వారి వ్యక్తిగత ఆసక్తులు, ప్రతిభ ఆధారంగా విద్యార్థులను వారి కార్యక్రమాలలో చేర్చుకోవటం జరుగుతుంది.

14. కోచింగ్ సంస్కృతిని తొలగించే వ్యూహానికి సంబంధించిన అంశం ఇటీవల జారీ చేసిన జాతీయ పాఠ్యప్రణాళిక రూపురేఖా చట్రంలో కూడా వివరంగా చర్చించబడింది.

15. ప్రభుత్వం కామన్ యూనివర్సిటీ ఎంట్రన్స్ టెస్ట్ (సియుఈటి)ను 13 ప్రాంతీయ భాషల్లో ప్రవేశ పరీక్ష నిర్వహించడం, ఉన్నత విద్యా సంస్థలలో (ఉవిసంలు) సీట్ల సంఖ్య గణనీయంగా విస్తరించడం వంటి సమస్యలను పరిష్కరించడానికి ఎన్ ఈ పి 2020కి అనుగుణంగా కార్యక్రమాలు చేపట్టింది . మరిన్ని అధిక నాణ్యత గల ఉన్నత విద్యా సంస్థల ఏర్పాటు . జాతీయ పాఠ్యప్రణాళిక రూపురేఖాచట్రం (ఎన్ సి ఎఫ్ )

పాఠశాలల్లోని పాఠ్యాంశాలపైన, ప్రస్తుత అవాంఛనీయ పరిస్థితులకు దోహదపడే బోర్డు పరీక్షలకు సంబంధించిన విషయాలను పరిష్కరించడానికి స్పష్టమైన చర్యలు తీసుకుంటుంది.

16. విద్యార్థులు ఎన్ఈఈటి (యుజీ) , జెఈఈ (మెయిన్) ప్రవేశ పరీక్షల కోసం బాగా అభ్యాసం చేయడంలో సహాయ పడటానికి, నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ((ఎన్ టి ఎ), 'నేషనల్ టెస్ట్ అభ్యాస్' అనే మొబైల్ యాప్‌ను ప్రారంభించింది. అభ్యర్థులకు ప్రవేశాన్ని సులభతరం చేసి, అధిక నాణ్యత గల అనుకృత పరీక్షలను ఆన్‌లైన్‌లో ఉచితంగా రాయటానికి సహాయపడుతుంది.
17. ఈ విషయం వినియోగదారుల వ్యవహారశాఖ దృష్టికి తీసుకెళ్లటం జరిగింది. తప్పుదారిపట్టించే ప్రకటనలను ప్రచురించే కోచింగ్ సెంటర్‌లు/ప్రైవేట్ ఉన్నత విద్యా సంస్థలపైన వినియోగదారుల రక్షణ చట్టం, 1986లోని నిబంధనల ప్రకారం అవసరమైన చర్య తీసుకోవడం జరుగుతుంది.
18. విద్య ఉమ్మడి జాబితాలో ఉంది, రాష్ట్ర , కేం. పా. ప్రభుత్వం కూడా ఈ విషయంపైన క్రియాశీల చర్య తీసుకోవాలి.
19. అనేక రాష్ట్రాలు / యూటి లు వారి సంబంధిత అధికార పరిధిలో ప్రైవేట్ కోచింగ్ , ట్యూషన్ తరగతుల ను నియంత్రించడానికి తగిన చట్టపరమైన రూపురేఖ చట్రం ద్వారా చొరవ తీసుకున్నాయి. వాటిలో బీహార్ పరిధిలోని కోచింగ్ ఇన్‌స్టిట్యూట్ (కంట్రోల్ & రెగ్యులేషన్) చట్టం, 2010 [బీహార్ చట్టం 17, 2010], గోవా కోచింగ్ క్లాసెస్ (రెగ్యులేషన్) చట్టం, 2001 (గోవా చట్టం - 27, 2001), ఉత్తరప్రదేశ్ రెగ్యులేషన్ ఆఫ్ కోచింగ్ యాక్ట్, 2002 [యూపి చట్టం సంఖ్య. 5, 2002], కర్ణాటక ట్యుటోరియల్ ఇన్‌స్టిట్యూషన్స్ (రిజిస్ట్రేషన్ - రెగ్యులేషన్) రూల్స్, 2001 [కర్ణాటక విద్యా చట్టం, 1983 (కర్ణాటక చట్టం - 1,1995)లోని విభాగం (సెక్షన్) 145లోని ఉప విభాగం (సబ్-సెక్షన్ (1) ద్వారా అందించబడిన అధికారాల అమలులో రూపొందించబడింది], మణిపూర్ కోచింగ్ ఇన్‌స్టిట్యూట్ (కంట్రోల్ & రెగ్యులేషన్) చట్టం, 2017 ( చట్టం సంఖ్య. 8, 2017) మొదలైనవి రాజస్థాన్ కోచింగ్ ఇన్‌స్టిట్యూట్‌ల (కంట్రోల్ & రెగ్యులేషన్) బిల్లు, 2023 కూడా ప్రజాసీమ(పబ్లిక్ డొమైన్)లో ఉంది. కోచింగ్ ఇన్‌స్టిట్యూట్‌లలోచేరిన విద్యార్థుల ఒత్తిడిని తగ్గించడం, ఇంకా మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరచడం కోసం ఇటీవల మార్గదర్శకాలను 27.09.2023న రాజస్థాన్ ప్రభుత్వం జారీ చేసింది.
20. ప్రైవేట్ కోచింగ్‌కు సంబంధించిన సమస్యలను పరిష్కరించడానికి గుర్తించదగిన ముఖ్యమైన చర్యలు తీసుకోబడినప్పటికీ, క్రమబద్ధీకరించబడని ప్రైవేట్ కోచింగ్ సెంటర్‌ల సంఖ్యకు ఒక నమూనాను రూపొందించాల్సిన అవసరం ఏర్పడింది. తగిన చట్టపరమైన రూపురేఖాచట్రం ద్వారా అమలు కోసం రాష్ట్రాలు / కేం. పా.ప్రా. లు అనుసరించగల మార్గదర్శకాలను /విధానాన్ని రూపొందించాలి.
21. ప్రైవేట్ కోచింగ్ సెంటర్ కు సంబంధించిన సమస్యలను పరిష్కరించటానికి రాష్ట్రాలు /కేం. పా.లు తగిన చట్టపరమైన రూపురేఖాచట్రాన్ని దత్తతచేసుకోడానికి రూపురేఖా నమూనా మార్గదర్శకాలు/విధానాలను కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదిస్తుంది.

## 1. శీర్షిక

కోచింగ్ సెంటర్ నమోదు – నియంత్రణకు మార్గదర్శకాలు -2024.

## 2. మార్గదర్శకాల లక్ష్యం

ఏ అధ్యయన కార్యక్రమానికైనా, పోటీ పరీక్షలు లేదా విద్యాపరమైన మద్దతును విద్యార్థులకు యిచ్చి, వారికి మెరుగైన మార్గదర్శకత్వం, సహాయం కోసం కోచింగ్ సెంటర్ నియంత్రణకు మార్గదర్శకాలను అందించడం

## 3. మార్గదర్శకాల అవసరం

(i) కోచింగ్ సెంటర్ల నమోదు - నియంత్రణ కోసం రూపురేఖాచట్రాన్ని అందించడం.

(ii) కోచింగ్ సెంటర్‌ను నడపడానికి కనీస ప్రామాణిక అవసరాలను సూచించడం.

(iii) కోచింగ్ సెంటర్లలో చేరిన విద్యార్థుల ఆసక్తిని కాపాడటం.

(iv) కోచింగ్ సెంటర్లకు సహ-పాఠ్య కార్యకలాపాలపై దృష్టి పెట్టడంతోపాటు విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి సలహా ఇవ్వడం

(v) విద్యార్థుల మానసిక శ్రేయస్సు కోసం వృత్తి (కెరీర్)పరమైన మార్గదర్శకాన్ని, మానసిక సలహాను అందించడం.

## 4. నిర్వచనం

(i) ‘అప్పీలు అధికారం’ అంటే సముచిత ప్రభుత్వం ద్వారా ప్రకటించబడిన అధికారి;

(ii) 'కోచింగ్' అంటే 50 కంటే ఎక్కువ మంది విద్యార్థులకు ఏ అభ్యసన శాఖలోనైనా ట్యూషన్, సూచనలు లేదా మార్గదర్శకత్వం అందిస్తాయి కానీ సలహా సమావేశం, క్రీడలు, నృత్యం, నాటకరంగం, ఇంకా ఇతర సృజనాత్మక కార్యకలాపాలను కలుపుకొని ఉండదు;

(iii) 'కోచింగ్ సెంటర్' అనేది - పాఠశాల, కళాశాల, విశ్వవిద్యాలయ స్థాయిలో 50 కంటే ఎక్కువ మంది విద్యార్థులకు ఏదైనా అధ్యయన కార్యక్రమం లేదా పోటీ పరీక్షలు లేదా విద్యాపరమైన మద్దతు కోసం కోచింగ్ అందించడానికి ఏ వ్యక్తి ద్వారానైనా స్థాపించబడి, నడుపుతూ లేదా పరిపాలించే ఒక కేంద్రాన్ని కలిగి ఉంటుంది.

(iv) 'సమర్థ అధికారం' అంటే సముచిత ప్రభుత్వం ద్వారా ప్రకటింపబడిన అధికారి;

(v) ‘ప్రభుత్వం’ అంటే కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర / కేం. పా. ప్రభుత్వాలు తగిన అధికార పరిధిని కలిగి ఉండటం;

(vi) 'సంస్థ' అంటే పాఠశాల లేదా ఏదైనా ఇతర విద్యా సంస్థ ద్వారా గుర్తింపుపొందిన లేదా నియంత్రించబడిన లేదా బోర్డుకు అనుబంధంగావున్న లేదా రాష్ట్ర / కేం. పా. ప్రభుత్వ నియంత్రణలోవున్న లేదా గుర్తింపుపొందిన అనుబంధ కళాశాల, సహసంబంధ కళాశాల, ఒక చట్ట-శాసననిబంధనలకులోబడి కార్యనిర్వాహకమండలి గుర్తింపుపొందిన కళాశాల, ఒక విశ్వవిద్యాలయం లేదా విద్యాసంస్థ కేంద్ర ప్రభుత్వం లేదా రాష్ట్ర / కేం. పా. ప్రభుత్వం చట్టం కింద స్థాపించబడిన సంస్థ;

(vii) 'వ్యక్తి' అంటే ఒక వ్యక్తి ఇంకా వ్యక్తుల సమూహం లేదా ఒక కార్పొరేట్ సంస్థ, లేదా ఒక ట్రస్టు, వ్యాపారసంస్థ లేదా సమాజం లేదా ఒక సంస్థను కలుపుకొని ఉండటం;

(viii) 'ప్రొప్రైటర్' అంటే నమోదును కోరుకునే కోచింగ్ సెంటర్ యజమాని లేదా నమోదుచేసుకున్న, ఉమ్మడియజమాని;

(ix) 'ట్యూటర్' అంటే ఏ కోచింగ్ సెంటర్‌లో విద్యార్థులకు మార్గనిర్దేశం చేసే లేదా శిక్షణ ఇచ్చే వ్యక్తి, ప్రత్యేకమైన ట్యూషన్‌లు చెప్పే ట్యూటర్ ను కలుపుకొనివుంటుంది.

(x) 'విశ్వవిద్యాలయం' అంటే ఒక కేంద్ర చట్టం ద్వారా లేదా ఒక ప్రాదేశికచట్టం లేదా ఒక రాష్ట్ర చట్టం కింద స్థాపించబడిన లేదా విలీనం చేయబడిన ఒక విశ్వవిద్యాలయం. ఇంకా అలాంటి ఏ సంస్థ అయినా విశ్వవిద్యాలయ సంబంధితమైన యుజీసి ని సంప్రదించి, దీనికింద యుజీసి చట్టంలో చేసిన నిబంధనలకు అనుగుణంగా ఉన్నది.

### 5. కోచింగ్ సెంటర్ నమోదు

(i) ఒక వ్యక్తి ఈ మార్గదర్శకాల నిబంధనల ప్రకారం అటువంటి కోచింగ్ సెంటర్‌ను కేవలం ముందస్తుగా నమోదు చేసుకోవడంతో మాత్రమే కోచింగ్ ఇవ్వాలి లేదా కోచింగ్ సెంటర్‌ను స్థాపించాలి, నిర్వహించాలి, నడిపించాలి లేదా కొనసాగించాలి.

(ii) మార్గదర్శకాల అమలు తేదీలో ఉన్న కోచింగ్ సెంటర్, మార్గదర్శకాలను అమలుపరచిన తేదీ నుండి మూడు నెలల వ్యవధిలోనే రిజిస్ట్రేషన్ కోసం దరఖాస్తు చేయాలి.

(iii) iii) కోచింగ్ సెంటర్ నమోదు కోసం దరఖాస్తును ఆ కోచింగ్ సెంటర్ ఏ స్థానిక అధికార పరిధిలో ఉన్నదో, ఆ దరఖాస్తులోనే, తగిన ప్రభుత్వం పేర్కొన్న ఫీజులు, పత్రాలతో దాని సమర్థ అధికారికి దరఖాస్తు చేయటం జరుగుతుంది.

(iv) ఒక కోచింగ్ సెంటర్ కి బహుళ శాఖలు ఉన్నట్లయితే, అటువంటి ప్రతి శాఖ ప్రత్యేక కోచింగ్ సెంటర్‌గా పరిగణించబడుతుంది ఇంకా ప్రతి శాఖ నమోదు కోసం ప్రత్యేక దరఖాస్తును సమర్పించడం అవసరం.

(v) సమర్థ అధికారి, కోచింగ్ సెంటర్ నమోదు కోసం దరఖాస్తు అందిన తేదీ నుండి మూడు నెలలలోపు, నిర్ణీత ఫారంలో నమోదు యోగ్యతాపత్రాన్ని మంజూరు చేయాలి లేదా ఆ తర్వాత అటువంటి నమోదును మంజూరు చేయడానికి నిరాకరించిన దరఖాస్తుదారుకి తెలియజేయాలి. అటువంటి తిరస్కరణకు కారణాలను రాతపూర్వక నమోదు చేసిన తర్వాతే సంబంధిత వ్యక్తికి తెలుపవలసి ఉంటుంది. సంబంధిత వ్యక్తికి వినడానికి ఒక సహేతుకమైన అవకాశాన్ని ఇచ్చిన తర్వాత మాత్రమే నమోదును తిరస్కరించే ఏ ఉత్తర్వునైనా జారీ చేయవలసి ఉంటుంది.

(vi) నమోదు యోగ్యతాపత్ర చెల్లుబాటు కాలవ్యవధి తగిన ప్రభుత్వం నిర్ణయిస్తుంది. ఇది ఏ కారణం చేతనైనా ముందుగా రద్దు చేయబడితే తప్ప.

(vii) నమోదు చేసుకున్న ప్రతి కోచింగ్ సెంటర్, సంబంధిత ప్రభుత్వం పేర్కొన్న రుసుములు, పత్రాలతో అటువంటి నమోదు గడువు ముగిసే తేదీకి రెండు నెలల ముందే సంబంధిత సమర్థ అధికారికి నమోదు యోగ్యతాపత్ర పునరుద్ధరణ కోసం దరఖాస్తు చేయాలి.

(viii) సమర్థ అధికారి, నిర్ణీత ఫారంలో నమోదు పునరుద్ధరణ కోసం ఒక దరఖాస్తు రసీదును స్వీకరించిన తర్వాత, నిర్ణీత రుసుమును చెల్లించి, నమోదు కాలవ్యవధి ముగిసేలోపే నమోదు సంఖ్య పునరుద్ధరణ కోసం దరఖాస్తుపై నిర్ణయం తీసుకోవచ్చు ఇంకా పునరుద్ధరించవచ్చు యోగ్యతాపత్రం లేదా నమోదు కాలవ్యవధి ముగిసేలోపే దరఖాస్తుదారునికి దాని తిరస్కరణను తెలియజేయవచ్చు, అటువంటి తిరస్కరణకు కారణాలను రాతపూర్వక నమోదు చేసిన తర్వాతే సంబంధిత వ్యక్తికి తెలుపవలసి ఉంటుంది. సంబంధిత వ్యక్తికి వినడానికి ఒక సహేతుకమైన అవకాశాన్ని ఇచ్చిన తర్వాత మాత్రమే నమోదును తిరస్కరించే ఏ ఉత్తర్వునైనా జారీ చేయవలసి ఉంటుంది.

(ix) కనీస మానవ ఇంటర్‌ఫేస్‌తో ఫేస్‌లెస్ పద్ధతిలో కోచింగ్ సెంటర్ నమోదును సులభతరం చేయడానికి తగిన ప్రభుత్వం వెబ్-పోర్టల్/ఆన్‌లైన్ యంత్రాంగాన్ని రూపొందించాలి.

### 6. నమోదుకు షరతులు

(i) ఏ కోచింగ్ సెంటర్ చేయకూడనివి -

(a) పట్టభద్రత (గ్రాడ్యుయేషన్) కంటే తక్కువ అర్హత ఉన్న ట్యూటర్‌లను పనిలో పెట్టడం.

(b) తల్లిదండ్రులు/విద్యార్థులను కోచింగ్ సెంటర్‌లో నమోదు చేయడం కోసం తప్పుదారి పట్టించే వాగ్దానాలు లేదా ర్యాంకు లేదా మంచి మార్కులకు హామీ ఇవ్వడం.

(c) 16 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న విద్యార్థిని నమోదు చేసుకోవడం లేదా మాధ్యమిక పాఠశాల పరీక్ష తర్వాత మాత్రమే విద్యార్థి నమోదు చేసుకోవడం.

(d) ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా, కోచింగ్ నాణ్యత లేదా అందులో అందించే సౌకర్యాలు లేదా అటువంటి కోచింగ్ సెంటర్ లేదా అటువంటి తరగతికి హాజరైన విద్యార్థి ద్వారా పొందిన ఫలితానికి సంబంధించిన ఏదైనా తప్పుదారి పట్టించి, దావాకు దారితీసే ప్రకటనను ప్రచురించడం లేదా దాని ప్రచురణకు కారకులవ్వటం లేదా ఆ ప్రచురణకు భాగస్వాములుగా పాలుపంచుకోవడం లేదా అటువంటి తరగతికి హాజరైన విద్యార్థియైనా.

(e) ఒక విద్యార్థికి కావలసిననంత కనీస స్థలం కంటే తక్కువ ఉంటే నమోదు చేసుకోవాలి.

(f) నైతికంగా సిగ్గుమాలిన పరిస్థితికి దారితీసే సంఘటనలో ఏదైనా నేరానికి దోషిగా నిర్ధారించబడిన వ్యక్తిని ట్యూటర్ సేవలకు తీసుకోవడం లేదా అటువంటి వ్యక్తిని సేవలకు నియమించుకోవడం.

(g) ఈ మార్గదర్శకాల ఆవశ్యకత ప్రకారం అది సలహాసమావేశ వ్యవస్థను కలిగి ఉండకపోతే నమోదు చేసుకోవాలి.

(ii) ట్యూటర్‌ల అర్హత, కోర్సులు/పాఠ్యాంశాలు, పూర్తి చేయవలసిన కాలవ్యవధి, వసతిగృహ సౌకర్యాలు (ఏదైనా ఉంటే), వసూలు చేస్తున్న రుసుములు, సులభమైన నిష్క్రమణ విధానం, ఫీజు వాపసు విధానం, సెంటర్ నుంచి కోచింగ్ తీసుకున్న విద్యార్థుల సంఖ్య, చివరకు ఉన్నత విద్యా సంస్థలలో ప్రవేశం పొందడంలో విజయం సాధించిన విద్యార్థుల సంఖ్య మొదలైన వాటిని నవీకరించిన వివరాలతో కోచింగ్ సెంటర్ కు ఒక వెబ్‌సైట్ ఉండాలి.

(iii) కోచింగ్ సెంటర్ స్థానిక అధికార పరిధిలో వర్తించే ప్రత్యేక నమోదుతో సహా వివిధ చట్టాలు, నియమాలు, నిబంధనలు మొదలైన వాటికి కట్టుబడి ఉంటుంది.

## 7. నమోదుకు దరఖాస్తుతో పాటుగా జతపరచవలసిన పత్రాలు

(i) ఒక కోచింగ్ సెంటర్ నమోదుకు ప్రతి దరఖాస్తు కూడా ఒక యజమాని భాద్యత పూర్వకంగా ఇలా పేర్కొంటున్నారు అని ఉండాలి -

(a) 'నమోదుచేసుకున్న కోచింగ్ సెంటర్' అనే పదాన్ని మాత్రమే అతను ఉపయోగించాలి గానీ ఏ సైన్ బోర్డులోనైనా లేదా ఏ పరిచయపత్రం(ప్రాస్పెక్టస్) లేదా ఉత్తరప్రత్యుత్తరాలు లేదా సమాచార ప్రసారం లేదా ఏదైనా స్వభావంలోనైనా లేదా ఏ ప్రదేశంలోనైనా 'గుర్తించబడిన' లేదా 'ఆమోదించబడిన' అనే పదాలను ఉపయోగించకూడదు;

(b) కోచింగ్ తరగతులు సంస్థలు/పాఠశాలల్లోకూడా చదువుతున్న విద్యార్థులకు వారి సంస్థల/ పాఠశాలల సమయాల్లో నిర్వహించకూడదు;

(c) ట్యూటర్ల అర్హతకు సంబంధించి అవసరమైన సమాచారం, కోచింగ్ క్లాస్ టైమ్ టేబుల్, వసూలు చేసిన రుసుము, సాధారణ సమాచారం, కోచింగ్ తరగతికి సంబంధించి వెబ్‌సైట్‌లోనూ కోచింగ్ సెంటర్ ప్రాంగణంలోని ప్రముఖ ప్రదేశంలో ఉన్న నోటీసు బోర్డులోను ప్రదర్శించబడుతుంది;

(d) అతను / ఆమె లేదా ఏ ట్యూటర్ లేదా ఉద్యోగంలో నియమింపబడిన వ్యక్తి, కోచింగ్ సెంటర్‌లో ఏ విధంగానైనా నైతికంగా సిగ్గుమాలిన పరిస్థితికి దారితీసే సంఘటనలో ఏదైనా నేరానికి దోషిగా నిర్ధారించబడని వ్యక్తి అయినా ఇంకా ట్యూటర్ ఉద్యోగితలో ఏదైనా మార్పు జరిగినా వెంటనే సంబంధిత సమర్థ అధికారికి తెలియజేయవలసి ఉంటుంది;

(e) అతను/ఆమె కోచింగ్ తరగతిలో ప్రవేశించాల్సిన విద్యార్థుల నిర్దిష్ట సంఖ్యకు సంబంధించిన షరతుకు కట్టుబడి ఉండాలి;

(f) అతను / ఆమె ఈ మార్గదర్శకాలకు, ఇతర నియమాలకు, షరతులకు కట్టుబడి ఉండాలి;

(ii) నమోదు పునరుద్ధరణకు దరఖాస్తుతో పాటు చార్టర్డ్ అకౌంటెంట్ లెక్కలతనిఖీ(ఆడిట్) చేసిన ఖాతా వివరాల కాపీప్రతిని చేర్చాలి.

## 8. రుసుములు

(i) వసూలు చేస్తున్న వివిధ కోర్సులు/పాఠ్యాంశాలకు ట్యూషన్ రుసుములు న్యాయమైనవీ సహేతుకమైనవైయుండాలి. వసూలు చేసిన రుసుము రసీదులు తప్పనిసరిగా అందుబాటులో ఉంచాలి.

(ii) కోచింగ్ సెంటర్ తప్పనిసరిగా వివిధ కోర్సులు/పాఠ్యాంశాలు, వాటి పూర్తి వ్యవధి, తరగతుల సంఖ్య, ఉపన్యాసాలు, ట్యుటోరియల్‌లు, వసతిగృహ సౌకర్యాలు (ఏవైనా ఉంటే) వసూలు చేస్తున్న రుసుములు, సులభ నిష్క్రమణ విధానం, రుసుము వాపసు మొదలైన వాటి గురించిన పరిచయపత్రా(ప్రాస్పెక్టస్)న్ని జారీ చేయాలి. ఈ వివరాలు భవన ప్రాంగణంలో ప్రముఖమైన, అందుబాటులో ఉండే ప్రదేశంలో కూడా ప్రదర్శించబడాలి.

(iii) పరిచయపత్రం(ప్రాస్పెక్టస్), నోట్స్, ఇతర సామగ్రిని కోచింగ్ సెంటర్లో నమోదు చేసుకున్న విద్యార్థులకు ఏరకమైన ప్రత్యేక రుసుము వసూలు చేయకుండా సరఫరా చేయాలి.

(iv) విద్యార్థి కోర్సు కోసం పూర్తిగా చెల్లించి, నిర్ణీత వ్యవధి మధ్యలో కోర్సును విడిచిపెడితే, ఆ విద్యార్థికి మిగిలిన కాలానికి సంబంధించి ముందుగా జమ చేసిన ఫీజులో నుండి 10 రోజులలోపు తగిన నిష్పత్తి (ప్రో-రేటా) ప్రాతిపదికన వాపసు ఇవ్వాలి. విద్యార్థి వసతిగృహంలో ఉంటే కోచింగ్ సెంటర్, ఆపై వసతిగృహ రుసుము ఇంకా భోజనశాల రుసుము మొదలైనవి కూడా వాపసు చేయాలి.

(v) ఎట్టి పరిస్థితుల్లోనూ, నిర్దిష్ట కోర్సు, కాలవ్యవధి కోసం నమోదు చేయబడిన రుసుము కోర్సు వ్యవహార సమయంలో పెంచకూడదు.

## 9. మౌలిక సదుపాయాల అవసరాలు

(i) కోచింగ్ సెంటర్ ప్రాథమిక నిర్మాణంలోనే, తరగతి/బ్యాచ్ జరిగే సమయంలో ప్రతి విద్యార్థికీ కనీసం ఒక చదరపు మీటరు ప్రాంతాన్ని కేటాయించవచ్చు. నమోదు చేసుకున్న విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా తగిన మౌలిక సదుపాయాలు ఉండాలి.

(ii) కోచింగ్ సెంటర్ భవనం అగ్ని భద్రత సంకేతాలు, భవన భద్రత సంకేతాలు, ఇంకా ఇతర ప్రమాణాలకు కట్టుబడి ఉండాలి. తగిన ప్రభుత్వం నిర్ణయించిన తగిన అధికారుల నుండి అగ్ని భవన భద్రత యోగ్యతాపత్రాన్ని పొందాలి.

(iii) విద్యార్థుల సహాయం కోసం, కోచింగ్ సెంటర్‌లో ప్రథమ చికిత్స సామగ్రి, వైద్య సహాయం/చికిత్స సౌకర్యం ఉండాలి. ఆసుపత్రులు, అత్యవసర సేవల కోసం వైద్యులు, పోలీసు ఫోను సహాయక(హెల్ప్‌లైన్) వివరాలు, అగ్నిమాపక సేవ హెల్ప్‌లైన్, మహిళా హెల్ప్‌లైన్ మొదలైన సంప్రదిపు సేవల జాబితా ప్రదర్శించబడాలి. వాటిని గురించి విద్యార్థులకు తెలియజేయాలి.

(iv) కోచింగ్ సెంటర్ భవనం పూర్తిగా విద్యుదీకరించబడి, బాగా గాలివీచేట్లు చేయబడి, భవనంలోని ప్రతి తరగతి గదిలో తగినంత విద్యుత్తుకాంతి ఏర్పాట్లు చేయాలి.

(v) సెంటర్ లోని విద్యార్థులందరికీ, సిబ్బందికి సురక్షితమైన, తాగదగిన మంచినీరు అందుబాటులో ఉండాలి.

(vi) కోచింగ్ సెంటర్‌లో అవసరమైన చోట సిసిటీవి కెమెరాలు తగిన విధంగా అమర్చబడి ఉండవచ్చు, భద్రతను చాలా బాగా నిర్వహించబడాలి.

(vii) విద్యార్థులు ఫిర్యాదు చేయడానికి కోచింగ్ సెంటర్‌లో ఫిర్యాదు పెట్టె లేదా నమోదుపుస్తకాన్ని ఉంచవచ్చు. కోచింగ్ సెంటర్‌లో విద్యార్థుల ఫిర్యాదులు/సాధకబాధకాల పరిష్కారానికి ఒక కమిటీని కలిగివుండాలి.

(viii) కోచింగ్ సెంటర్ భవనం ఆవరణలో మగ, ఆడవారికి ప్రత్యేక మరుగుదొడ్లను ఏర్పాటు చేయాలి.

## 10. పాఠ్యప్రణాళిక

### 10.1 తరగతులు

(i) పరిచయపత్రం(ప్రాస్పెక్టస్)లో పేర్కొన్న విధంగా నిర్ణీత సమయంలో తరగతులను పూర్తి చేయడానికి కోచింగ్ సెంటర్ ప్రయత్నాలు చేస్తుంది.

(ii) సంస్థలు/పాఠశాలల్లో కూడా చదువుతున్న విద్యార్థులకు కోచింగ్ తరగతులు వారి సంస్థలు/పాఠశాలల సమయాల్లో నిర్వహించకూడదు. తద్వారా అటువంటి సంస్థలు/పాఠశాలలలోని విద్యార్థుల నియత హాజరు ప్రభావితం కాకుండా ఉంటుంది. ఇంకా నకిలీ పాఠశాలలను నివారించడానికి కూడా.

(iii) వారి విద్యావిషయాలలో అదనపు మద్దతు అవసరమయ్యే విద్యార్థికి నివారణ లేదా మద్దతు తరగతులను అందించవచ్చు.

(iv) విద్యార్థులు విశ్రాంతి తీసుకోవడానికి, తేరుకోవడానికి వీలుగా పాఠ్యప్రణాళిక/తరగతి కాలకార్యక్రమపట్టిక(టైమ్‌టేబుల్) తగిన విధంగా ఖాళీగా ఉండవచ్చు, తద్వారా వారిపై అదనపు ఒత్తిడిని పెంచదు.

(v) కోచింగ్ సెంటర్ విద్యార్థులకూ ట్యూటర్‌లకు వారానికోసారి సెలవు ఉండేలా హామీయివ్వాలి.

(vi) వారానికోసారి ఉన్న సెలవు రోజున ఎటువంటి మూల్యాంకన పరీక్ష / పరీక్ష ఉండకూడదు.

(vii) సంబంధిత ప్రాంతంలోని ముఖ్యమైన, ప్రసిద్ధ పండుగల సమయాలలో, కోచింగ్ సెంటర్ విద్యార్థులు తమ కుటుంబంతో కలిసివుండేలా, భావోద్వేగ ప్రోత్సాహాన్ని పొందగలిగే **పద్ధతిలో సెలవును అనుకూలీకరించాలి.**

(viii) కోచింగ్ సెంటర్‌లు విద్యార్థికి మితిమీరినభారంగా ఉండని విధంగా కోచింగ్ తరగతులను నిర్వహించాలి. అది ఒక రోజులో 5 గంటల కంటే ఎక్కువ ఉండకూడదు, ఇంకా కోచింగ్ వేళలు చాలా ఉదయాన్నే (ఆరంభించటం) లేదా సాయంత్రం చాలా ఆలస్యమయ్యేవరకూ ఉండకూడదు.

(ix) కోచింగ్ సెంటర్లు విద్యార్థుల సమగ్ర అభివృద్ధికీ అభిజ్ఞా సామర్థ్యాలను పెంపొందించడానికి సహ-పాఠ్య కార్యకలాపాల కోసం తరగతులను నిర్వహించాలి. కోచింగ్ సెంటర్లు, ప్రధాన సబ్జెక్టులను బోధిస్తున్నప్పుడు, ట్యూటర్, ఉద్యోగి, విద్యార్థులందరికీ జీవన నైపుణ్యాలు, శాస్త్రీయ పదును & రుజువు ఆధారిత ఆలోచనల అభివృద్ధిపై సలహాసమావేశ సదస్సులను కూడా నిర్వహించాలి; సృజనాత్మకత & వినూత్నత; దృఢత్వం, క్షేమం, భావోద్వేగ బంధం & మానసిక శ్రేయస్సు, వయస్సుకి తగిన సవాళ్లు, ప్రేరణ; సహకారం, జట్టుకృషి; సమస్య - పరిష్కారం, తార్కిక హేతువాదసరణి; నీతి, నైతిక హేతువాదసరణి; మానవ, రాజ్యాంగ విలువల జ్ఞానం, అభ్యాసం; వ్యక్తిగత భద్రత (లింగ సున్నితత్వం & దుర్వినియోగ నివారణ); ప్రాథమిక విధులు; పౌరసత్వ నైపుణ్యాలు, విలువలు; భారతదేశ జ్ఞానం; పర్యావరణ అవగాహన, పారిశుద్ధ్యం, పరిశుభ్రత మొదలైనవి.

## 10.2 కోచింగ్ సెంటర్ ద్వారా ప్రవర్తనా నియమావళి

(i) ప్రతి తరగతి/బ్యాచ్‌లో నమోదు చేసుకోవలసిన విద్యార్థుల సంఖ్య పరిచయపత్రం(ప్రాస్పెక్టస్)లో స్పష్టంగా ప్రస్తావించబడి, వెబ్‌సైట్‌లో కూడా ప్రచురించాలి. కోర్సు నడుస్తున్న సమయంలో తరగతి/బ్యాచ్‌లో నమోదు సంఖ్యను ఎట్టి పరిస్థితుల్లోనూ పెంచకూడదు.

(ii) ప్రవేశం పొందిన విద్యార్థుల సంఖ్య ప్రతి తరగతిలో ఆరోగ్యకరమైన ఉపాధ్యాయ - విద్యార్థి నిష్పత్తిని కలిగివుండటానికీ అవసరాలకు అనుగుణంగా మరిన్ని అవకాశాలను సృష్టించుకోడానికి ట్యూటర్, కౌన్సెలర్‌లతో సంబంధాన్ని ఏర్పరచుకోవడానికీ అనుగుణంగా ఉండాలి. విద్యార్థులు ట్యూటర్‌తో జతకలుపుకొనివుండేలా చూసుకోవాలి. విద్యార్థికి స్క్రీన్/బ్లాక్‌బోర్డ్ లకు సులభ ప్రవేశాన్నీ దృశ్యమానతనుకలిగి ఉండేలా చూసుకోవాలి.

(iii) కోచింగ్ సెంటర్ 16 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న విద్యార్థిని నమోదు చేసుకోకూడదు లేదా మాధ్యమిక పాఠశాల పరీక్ష తర్వాత మాత్రమే విద్యార్థుల నమోదు చేయాలి.

(iv) విద్యార్థులు పాఠ్యాంశాల్లో నమోదు చేసుకునే ముందే పరీక్షల కష్టం, పాఠ్య ప్రణాళిక, సిద్ధపాటు తీవ్రత స్థాయి, విద్యార్థి నుండి అవసరమైన ప్రయత్నాల గురించి బాగా వివరించబడాలి.

(v) విద్యార్థులకు విద్యా వాతావరణం, సాంస్కృతిక జీవనం, వాస్తవికతలు ఇంకా పాఠశాల స్థాయి పరీక్షలకూ పోటీ పరీక్షల తయారీ మధ్య వ్యత్యాసం గురించిన పూర్తి అవగాహనను కల్పించాలి.

(vi) ఇంజినీరింగ్, వైద్య సంస్థలలో ప్రవేశంకోసం కాకుండా, ఇతర వృత్తుల ఐచ్ఛికాలను గురించిన సమాచారాన్ని విద్యార్థులకు అందించవచ్చు. తద్వారా వారు తమ భవిష్యత్తు గురించిన ఒత్తిడికి గురికాకుండా, ప్రత్యామ్నాయ వృత్తులకు కొత్త ఐచ్ఛికాన్ని ఎంపిక చేసుకోవచ్చు.

(vii) విద్యార్థి సామర్థ్యాన్ని అంచనా వేయడానికి ప్రవేశం లేదా మాదిరి పరీక్ష(మాక్ టెస్ట్) నిర్వహించబడవచ్చు. విద్యార్థి సామర్థ్యం, అభిరుచి ఆధారంగా, కోచింగ్ సెంటర్ విద్యార్థుల సామర్థ్యం, వాస్తవిక నిరీక్షణను తల్లిదండ్రులకు తెలియజేయవచ్చు, ముందుకు వెళ్లే మార్గాన్ని కూడా సూచించవచ్చు.

(viii) కోచింగ్ సెంటర్ లో ప్రవేశం ఏ విధంగానూ మెడికల్, ఇంజినీరింగ్, మేనేజ్‌మెంట్, న్యాయ శాస్త్రం మొదలైనవి లేదా పోటీ పరీక్షల వంటి విద్యాసంస్థలలో ప్రవేశానికీ విజయానికి హామీ ఇవ్వదని విద్యార్థులకూ తల్లిదండ్రులకు తెలియజేయాలి.

(ix) కోచింగ్ సెంటర్ మానసిక ఆరోగ్య నిపుణుల సహకారంతో విద్యార్థుల మానసిక ఆరోగ్యానికి సంబంధించి ఆవర్తన కార్యశాలలను, సునితత్వపరిచే సదస్సులను నిర్వహించాలి.

(x) కోచింగ్ సెంటర్ బోధనా విధానం, కోర్సు కాలక్రమం, కోచింగ్ సెంటర్‌లో అందుబాటులో ఉన్న సౌకర్యాల గురించి విద్యార్థులుకూ తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలి. వారి పిల్లలపైన అనవసరమైన మానసిక ఒత్తిడి, నిరీక్షణ భార ప్రతికూల ప్రభావాల గురించి వారికి సలహా ఇవ్వవచ్చు.

(xi) కోచింగ్ సెంటర్ నిర్వహించిన మూల్యాంకన పరీక్ష ఫలితాలను బహిరంగపరచకూడదు. మూల్యాంకన పరీక్షను గోప్యంగా ఉంచుతూ, విద్యార్థుల పనితీరును క్రమం తప్పకుండా విశ్లేషించడానికి ఉపయోగించాలి. విద్యా ప్రదర్శన క్షీణిస్తున్న విద్యార్థికి ఈ మార్గదర్శకాల నిబంధనల ప్రకారం సలహాసమావేశాన్ని అందించాలి.

## 11. కౌన్సెలర్లు, మనస్తత్వవేత్తలు మద్దతు

(i) విద్యార్థులపై అధిక పోటీ, విద్యాపరమైన ఒత్తిడి కారణంగా, కోచింగ్ సెంటర్లు విద్యార్థుల మానసిక క్షేమం కోసం చర్యలు తీసుకోవాలి, వారి విద్యార్థులపై అనవసరమైన ఒత్తిడిని కలిగించకుండా తరగతులను నిర్వహించవచ్చు. అలాగే, వారు దుస్థితి, ఒత్తిడితో కూడిన పరిస్థితులలో ఉన్న విద్యార్థులను లక్ష్యంగా పెట్టుకొని నిలకడగల నిరంతర సహాయం అందించడానికి తక్షణ జోక్యం కోసం ఒక యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలి.

(ii) కోచింగ్ సెంటర్ ద్వారా సలహాసమావేశ వ్యవస్థను అభివృద్ధి చేసి, విద్యార్థులకూ తల్లిదండ్రులకు సులభంగా అందుబాటులో ఉండేలా సమర్థ అధికార యంత్రాంగం చర్యలు తీసుకునే హామీని ఇవ్వవచ్చు. మనస్తత్వవేత్తల, కౌన్సెలర్ల పేర్లను, వారు సేవలను అందించే సమయాన్ని విద్యార్థులకూ తల్లిదండ్రులందరికీ అందించేలా చూడాలి. శిక్షణ పొందిన కౌన్సెలర్లను కోచింగ్ సెంటర్‌లో నియమించవలసి ఉంటుంది. విద్యార్థులకూ తల్లిదండ్రులకు ప్రభావపూరిత మార్గదర్శకత్వాన్ని అందించి, సలహాసమావేశాన్ని పెట్టాడానికి కోచింగ్ సెంటర్ సదుపాయాల్ని కల్పించాలి.

(iii) మానసిక ఒత్తిడి, మాంద్యాన్ని పరిష్కారం కోసం విద్యార్థులకు సలహాలను, మానసిక చికిత్సా సేవలను అందించడానికి కౌన్సెలర్లనూ, అనుభవజ్ఞులైన మనస్తత్వవేత్తలను చేర్చుకొనేటట్లు కోచింగ్ సెంటర్‌లు ప్రోత్సహించబడాలి.

(iv) విద్యార్థి ఆసక్తి, అభిరుచి, సామర్థ్యాన్ని అంచనా వేయడానికి వృత్తిసంబంధ కౌన్సెలర్లను లోపలికి తీసుకోవచ్చు, తదనుగుణంగా వారు విద్యార్థులకు మార్గనిర్దేశం చేయటం, సలహానివ్వటం జరుగుతుంది. ఉత్తమ వృత్తి ఎంపికను చేసుకోవడానికి వారి తల్లిదండ్రులకు వాస్తవిక అంచనాలతో మార్గనిర్దేశం చేస్తారు.

(v) కోచింగ్ సెంటర్ ద్వారా మానసిక ఆరోగ్యం, ఒత్తిడి నివారణపై తల్లిదండ్రులకు, విద్యార్థులకు ఉపాధ్యాయులకు క్రమబద్ధంగా కార్యశాలలు, అవగాహన వారాలను ఏర్పాటు చేయవచ్చు. ఇది ఆరోగ్యం, మంచి పోషకాహారం, వ్యక్తిగత - ప్రజా పరిశుభ్రత, విపత్తు ప్రతిస్పందన, ప్రథమ చికిత్సలో ప్రాథమిక శిక్షణతో పాటుగా మద్యం, పొగాకు, ఇతర మాదకద్రవ్యాల హానికరమైన, నష్టంకలిగించే ప్రభావాల గురించిన శాస్త్రీయ వివరణలపై కూడా దృష్టి పెట్టాలి. విద్యార్థుల మానసిక ఆరోగ్యం, స్థితిస్థాపకత, బాధ్యతాయుతమైన స్వీయ-సంరక్షణ నేపథ్యంలో సెంటర్ తల్లిదండ్రుల కోసం నిర్వహించే పరస్పర అవగాహన చర్యా సదస్సులో సానుకూల తల్లిదండ్రుల (పాత్ర) విషయాన్ని కూడా నొక్కి చెప్పాలి.

(vi) విద్యార్థులకు తమ అభివృద్ధి రంగాల గురించి సమర్థవంతంగా, సున్నితంగా సమాచారాన్ని అందించడానికి మానసిక ఆరోగ్య సమస్యలపై ట్యూటర్లు శిక్షణ పొందవచ్చు.

(vii) సలహాసమావేశంలో భాగంగా, కోచింగ్ సెంటర్ సన్నిహిత బృంద పరస్పరచర్యను ఏర్పాటు చేయాలి. కోచింగ్ సెంటర్ చర్చలు, పోటీలు, పథకాలలో సమూహ ఆధారిత పాఠ్యాంశ అభ్యాసాలను నిర్వహించవచ్చు.

(viii) విద్యార్థి సందేహాలను తరగతిలో బోధించిన ఉపాధ్యాయులే పరిష్కరించాలి, తద్వారా విద్యార్థి సంతృప్తి చెందుతారు.

(ix) కోచింగ్ సెంటర్ ఈ కింది విధంగా సంస్థలో మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించడానికి రూపురేఖాచట్రాన్ని అనుసరించాలి:

| మానసిక ఆరోగ్య ఉన్నతికి రూపురేఖాచట్రం | | |
|---|---|---|
| **సమస్యల స్థాయి** | **పాలుపంచుకునే భాగస్వాములు** | **జోక్య స్థాయి** |
| మానసిక క్షేమం | సంస్థాగత<br>సమాజం మొత్తం | సంస్థ పాఠ్యప్రణాళికలో సమీకృతమైయున్న మానసిక క్షేమం |
| మానసిక ఆరోగ్య పరిజ్ఞానం వైఖరులు & ప్రవర్తన | విద్యార్థులూ బోధకులందరూ | మానసిక క్షేమం - సాధారణ ఆరోగ్య పాఠ్యాంశాలలో భాగం |
| మానసిక సామాజిక సమస్యలు | కౌన్సెలర్లు, ట్యూటర్లు, సన్నిహిత ఉపదేశకులు, వసతిగృహాధికార్లు, పొరులు | అవసరమైన విద్యార్థులకు అదనపు సహాయాన్ని పొడిగిస్తుంది. |
| తీవ్రమైన సమస్యలు/రుగ్మతలు | కౌన్సెలర్లు, సంస్థాగత వైద్యులు, ఇతర నిపుణులు | వృత్తి నిపుణ నిర్వహణ |

## 12. చేరిక - ప్రాప్యత

a. కోచింగ్ సెంటర్ ప్రవేశం, బోధనా ప్రక్రియ సమయంలో మతం, జాతి, కులం, లింగం, పుట్టిన ప్రదేశం, సంతతి మొదలైన వాటి ఆధారంగా ఏ దరఖాస్తుదారు/విద్యార్థి పట్ల వివక్ష చూపకూడదు.

(ii) కోచింగ్ సెంటర్ ద్వారా విద్యార్థులకు ఎక్కువ ప్రాతినిధ్యాన్ని ప్రోత్సహించడానికి మహిళా విద్యార్థులకు, వైకల్యాలున్న విద్యార్థులకు, అట్టడుగు వర్గాలకు చెందిన విద్యార్థులకు ప్రత్యేక ఏర్పాట్లు చేయవచ్చు.

(iii) కోచింగ్ సెంటర్ భవనం చుట్టుపక్కల ప్రాంగణాలు దివ్యాంగులకు అనుకూలమైనవైయుండి, వికలాంగుల హక్కుల చట్టం- 2016 లోని నిబంధనలకు అనుగుణంగా ఉండాలి.

(iv) అభ్యసన వైకల్యాలకు సంబంధించి ట్యూటర్‌లకు అవగాహన కల్పించవచ్చు ఇంకా విద్యార్థులను అభ్యసన వైకల్యాలతోనైనా సౌకర్యమైన అనుభూతిని సున్నితత్వాన్నికలిగించి, నేర్చుకునేలా ట్యూటర్లు చేయవచ్చు.

(v) బ్రెయిలీ,ఈ-రీడర్‌లుస మరుగుదొడ్లు వంటివి దివ్యాంగులకు అనుకూలమైన సౌకర్యాలు సాధ్యమైన చోటల్లా ఏర్పాటు చేయవచ్చు.

(vi) విద్యా సంబంధ విషయాలలోఅదనపు మద్దతు అవసరమయ్యే వైకల్యాలున్న విద్యార్థులకు మద్దతు తరగతులు అందించవచ్చు.

(vii) విద్యా ప్రదర్శన నేపథ్య ఆధారంగా బ్యాచ్ ని విభజించకూడదు. ఎందుకంటే ఇది విద్యార్థులపై అధిక ఒత్తిడి కలిగించి, వారి మానసిక ఆరోగ్యాన్ని ప్రభావితం చేస్తుంది. విద్యార్థుల చేరిన క్రమాన్ని బట్టి/ప్రవేశాన్ని బట్టి క్రమంలో బ్యాచ్‌లను ఏర్పాటు చేయాలి. కోర్సు పూర్తయ్యే వరకు బ్యాచ్‌నీ విద్యార్థులను మార్చకూడదు.

### 13. రికార్డుల నిర్వహణ

(i) తగిన ప్రభుత్వం సూచించిన విధంగా కోచింగ్ సెంటర్ రికార్డులను , ఖాతాలను, రిజిస్టర్లను లేదా ఇతర పత్రాలను నిర్వహించి, అందించాలి.

(ii) కోచింగ్ సెంటర్ వార్షిక నివేదికను రికార్డు కోసం సమర్థ అధికారికి సమర్పించవచ్చు

### 14. కోచింగ్ సెంటర్ బదిలీపై పరిమితి

కోచింగ్ సెంటర్ నమోదు యోగ్యతాపత్రంలో సూచించిన ప్రదేశంలో మాత్రమే కోచింగ్‌ను నిర్వహించాల్సి ఉంటుంది. ఇంకా దాని విషయంలో దాని సమర్థ అధికారి ముందస్తు రాతపూర్వక అనుమతి లేకుండా, దానిని నమోదు ప్రదేశంలో కాకుండా వేరే ఏ ఇతర ప్రదేశానికి మార్చకూడదు.

### 15. కోచింగ్ సెంటర్ కార్యకలాపాల విచారణ

సమర్థ అధికారి లేదా తగిన ప్రభుత్వం ద్వారా అధీకృత అధికారి పొందిన ఏ ఇతర అధికారియైనా కోచింగ్ సెంటర్ కార్యకలాపాలను నిరంతరం పర్యవేక్షించాలి. కోచింగ్ సెంటర్ సంతృప్తికరమైన కార్యకలాపాలకు అవసరమైన అర్హతను సంబంధించిన వాటిని పూర్తిగా నిర్వహించటానికీ నమోదును గురించి, ఏదైనా కోచింగ్ సెంటర్ ను విచారించాలి.

### 16. ఫిర్యాదుల పరిష్కారం

(i) కోచింగ్ సెంటర్‌లకు వ్యతిరేకంగా విద్యార్థి, తల్లిదండ్రులు లేదా ట్యూటర్/ఉద్యోగి ఫిర్యాదుచేయవచ్చు ఇంకా కోచింగ్ సెంటర్లు కూడా విద్యార్థులకు/తల్లిదండ్రులకు వ్యతిరేకంగా సమర్థ అధికారికి ఫిర్యాదు చేయవచ్చు. సమర్థ అధికారి లేదా తగిన ప్రభుత్వం ద్వారా ఈ ప్రయోజనం కోసం ఏర్పాటు చేసిన విచారణ సంఘం ద్వారా ఈ ఫిర్యాదులను ముప్పై రోజులలోపుగానే సమర్థులు పరిష్కరించాలి.

(ii) అభియోగం ఏదైనప్పటికీ సమర్థ అధికారి లేదా విచారణ కమిటీ ఇచ్చిన నివేదికను వినడానికి అవకాశమిచ్చిన తర్వాత మాత్రమే, సంబంధిత అధికారి జరిమానా విధించాలి లేదా నమోదు రద్దుకు చర్య తీసుకోవాలి.

### 17. జరిమానాలు

(1) పౌరన్యాయస్థానాల (సివిల్ కోర్టులు)అధికారాన్ని సమర్థ అధికారి కలిగి ఉంటాడు. ఏదైనా దావాను పరిగణనలోకి తీసుకోవడానికి పౌరవ్యవహార స్మృతి 1908 (కేంద్ర ప్రభుత్వ చట్టం సంఖ్య.1908) కింద న్యాయస్థానాల కలిగివున్న అధికారాన్ని సమర్థ అధికారి కలిగి ఉంటాడు. అవి:-

(i) అఫిడవిట్ ద్వారా రుజువుతో కూడిన ఆధారాలను అంగీకరించడానికి;

(ii) ఏ వ్యక్తినైనా పిలిపించి, అతని హాజరును అమలుపరచడానికీ, ప్రమాణం చేయించి అతనిని పరీక్షించడానికి;

(iii) రికార్డులను చూపించడాన్ని అమలు చేయడానికి; ఇంకా

(iv) తీర్పు ఖర్చును ప్రకటించడానికి,

(2) నమోదుకు సంబంధిచిన ఏదైనా నిబంధనలు - షరతులను లేదా సాధారణ షరతులనైనా ఉల్లంఘించిన సందర్భంలో, కోచింగ్ సెంటర్ ఈ కింది విధంగా జరిమానాలకు బాధ్యత వహించాలి:

(i) మొదటి నేరానికి రూ. 25,000/-

(ii) రెండవ నేరానికి రూ. 1,00,000/-

(iii) తదుపరి నేరానికి నమోదు రద్దు

**18. రిజిస్ట్రేషన్ రద్దు**

నమోదును మంజూరుచేసిన మార్గదర్శకాల నియమాలను మీరినట్లు లేదా నిబంధన-షరతులను ఉల్లంఘించినట్లు సంతృప్తి చెందితే సంబంధిత సమర్థ అధికారి ఆ కోచింగ్ సెంటర్‌కు మంజూరు చేసిన నమోదు యోగ్యతాపత్రాన్ని సంబంధిత చట్టాన్ని ఉల్లంఘించినందుకు ఏ పక్షపాతం లేకుండా శిక్షా చర్యను తీసుకొని ఏ సమయంలోనైనా దానిని రద్దు చేయవచ్చు.

అయితే, ప్రతిపాదిత ఉత్తర్వుకు వ్యతిరేకంగా కారణాన్ని సమర్థ అధికారికి చూపించడానికి ఒక సహేతుకమైన అవకాశాన్ని యోగ్యతాపత్రాన్ని పొందిన వ్యక్తికి ఇవ్వాలి. అలా ఇవ్వకుండా జారీచేసిన ఎటువంటి ఉత్తర్వు చెల్లదు.

## 19. అప్పీలు విధానం

కోచింగ్ సెంటర్ నమోదు నిరాకరణ లేదా దాని పునరుద్ధరణ లేదా నమోదు రద్దు కారణంగా బాధితుడైనవారెవరైనా, అలాంటి ఉత్తరువును పొందిన తేదీ నుండి ముప్పై రోజులలోపుగానే, అతని అప్పీలును తగిన ప్రభుత్వం పేర్కొన్న పద్ధతిలో అప్పీలు అధికారికి అప్పీలు చేయాలి.

*****